క్లుప్తంగా

మహిళలు స్వయంశక్తితో ఎదగాలి

జనగామ రూరల్: కేవలం ఇంటికే పరిమితం కాకుండా మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలని ఎంపీపీ మేకల కళింగరాజు అన్నారు. గురువారం మండలంలోని ఓబుల్‌కేశావాపూర్‌లో బాప్టిస్ట్ చర్చి బ్లేస్ సంస్థ ఆధ్వర్యంలో పాస్టర్ యు.విజేందర్ సహకారంతో మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు.

విద్యార్థులకు నగదు బహుమతి



జనగామ: జనగామ పట్టణంలోని 12వ వార్డు వీవర్స్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఉత్తమ విద్యార్థులకు కాలనీవాసులు ఎనగందుల కృష్ణ రూ.5వేల నగదు బహుమతిని అందజేశారు. గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన తల్లి అర్వపల్లి ఎంకమ్మ జ్ఞాపకార్థం వార్డు కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మి నాగరాజు చేతుల మీదిగా నగదును అందజేశారు.

పాఠశాలకు 'పల్లా' తోడ్పాటు

దేవరుప్పుల: నీర్మాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు డిజిటల్ క్లాస్‌ల నిర్వహణ కోసం పల్లా రాధమ్మ, రామచంద్రారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కొడుకు కృష్ణారెడ్డి రూ.15 వేల టీవీ వితరణ చేశారు. అలాగే నీర్మాల హైస్కూల్‌లో గత సంవత్సరం (2001–2022) లో 10వ తరగతి, 7వ, 5వ తరగతుల వార్షిక పరీక్షలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదుతోపాటు జ్ఞాపికలను అందజేశారు.

సత్కారం



రఘునాథపల్లి: రామరాయనిబంగ్లా పంచాయతీ కార్యదర్శి బస్వరాజ్ మౌనిక ఉత్తమ కార్యదర్శిగా ఎంపికై జిల్లా కలెక్టర్ శివలింగయ్యచే ప్రశంసపత్రం అందుకున్న సందర్భంగా గురువారం గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. సర్పంచ్ బక్క యాదగిరి, యాదవ సంఘం అధ్యక్షుడు ఎడమ కనకరాజుల ఆధ్వర్యంలో ఉత్తమ కార్యదర్శినిని శాలువాలతో సత్కరించారు.

సరస్వతీ దేవి విగ్రహావిష్కరణ



లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్ల ఉన్నత పాఠశాలలో రూ.50వేలతో గ్రానైట్‌తో ఏర్పాటు చేసిన సరస్వతీ దేవి విగ్రహాన్ని దాత బెల్లంకొండ అశోక్ ఆవిష్కరించారు. తాను చదువుకున్న పాఠశాలకు సేవ చేయడం కన్నతల్లికి సేవ చేసినట్లుగా ఉందన్నారు. పాఠశాలకు పెండ్యాల ఉపేందర్‌రావు, నెల్లుట్ల రవీందర్ రావు, హెచ్‌ఎం అరుంధతి విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

స్పోర్ట్స్ డ్రస్ పంపిణీ..

మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చిట్ల ఉపేందర్‌రెడ్డి స్పోర్ట్స్ డ్రెస్‌లను అందజేశారు.

ఎమ్మెల్సీ కవితకు వినతి

జనగామ రూరల్: కరెన్సీ నోట్ల పై అంబేడ్కర్ ఫొటో ముద్రించాలని, అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జేరిపోతుల పరుశురామ్ ఎమ్మెల్సీ కవితకు గురువారం హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.

ఫర్నిచర్ అందజేత

స్టేషన్‌ఘన్‌పూర్: ఇప్పగూడెం జెడ్పీఎస్‌ఎస్ పాఠశాలకు 1998–99 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు రిపబ్లిక్ డే సందర్భంగా పాఠశాలకు గురువారం ఫర్నిచర్ బహూకరించారు. పూర్వ విద్యార్థుల బ్యాచ్ ప్రతినిధులు మొగిలి రాజు, ఆకుల వెంకటేష్, వడ్లకొండ భాస్కర్ రూ.30వేలు విలువైన రెండు బీరువాలు, రెండు వాటర్ స్టీల్ డ్రమ్స్‌ను అందించారు. ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

అరైస్ అవేక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. అసోసియేషన్ ఫౌండర్ రంజిత్‌కుమార్, నరేందర్ ఉన్నారు.

ఆర్థికసాయం

బచ్చన్నపేట: బండనాగారంలో ఇటీవల మృతి చెందిన మానెపల్లి యాదయ్య కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పంపించిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని సిద్దేశ్వర దేవస్థాన మాజీ చైర్మన్ చల్ల సురేందర్‌రెడ్డి అందించారు. గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉప సర్పంచ్ బత్తిని రాజలింగం, వార్డు సభ్యులు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, మానెపల్లి భూమయ్య, నాయకులు ఎర్రం భాస్కర్, కనుకయ్య, నరేష్, బాలరాజు, ప్రవీణ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



జనగామ: కలెక్టరేట్‌లో జరిగిన వేడుకల్లో విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేస్తున్న కలెక్టర్



పారిశుద్ధ్య కార్మికులను సత్కరించిన కలెక్టర్, డీసీపీ, అదనపు కలెక్టర్



జనగామ: కోర్టులో గణతంత్ర వేడుకల్లో జిల్లా న్యాయమూర్తి కె. శైలజ



జెండాకు వందనం చేస్తున్న డాక్టర్ సుగుణాకర్‌రాజు



లింగాలఘణపురం: జెండా ఆవిష్కరణలో తహసీల్దార్ అంజయ్య, ఎంపీపీ జయశ్రీ



జనగామ: జెండాకు వందనం చేస్తున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి

ఘనంగా గణతంత్ర దినోత్సవం

గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. పలువురు మాట్లాడుతూ దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహానేత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని అన్నారు. ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశ రాజ్యాంగం ఎంతో ప్రత్యేకమైనదన్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

–సాక్షి నెట్‌వర్క్



జనగామ: జెండాను ఎగురవేసిన జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



తరిగొప్పుల: ఎంపీడీఓ కార్యాలయంలో..



బచ్చన్నపేటలో .. తహసీల్దార్ వినయలత



జనగామ: కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో..



రఘునాథపల్లిలో.. ఎంపీడీఓ హసీం



జనగామ: ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో.. చిర్ర ఉపేందర్‌రెడ్డి, ఇందిర



గణతంత్ర దినోత్సవంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కృష్ణారెడ్డి



చిల్పూరు: జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ సరిత



జఫర్‌గఢ్ మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండాకు వందనం చేస్తున్న ఎంపీడీఓ, ఎంపీపీ



జనగామ రూరల్: విద్యార్థులకు బహుమతులు అందజేస్తు ఎంపీపీ కళింగరాజు



నర్మెటలో.. ఎంపీడీఓ ఎండి ఖాజామొయినుద్దీన్



స్టేషన్‌ఘన్‌పూర్: బీజేపీ కార్యాలయం వద్ద పార్టీ రాష్ట్ర నాయకుడు మాదాసు వెంకటేష్ తదితరులు



కొడకండ్ల: జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎస్సై కొమురెల్లి



జనగామ: శ్రీ సరస్వతీ శిశుమందిర్‌లో..



జనగామ: కురుమ సంఘం ఆధ్వర్యంలో.. ఆలేటి సిద్దిరాములు



జనగామ: వేడుకల్లో చాంబర్ అధ్యక్షుడు లింగయ్య



దేవరుప్పుల: స్వాతంత్య్ర పోరాట నేతల వేషధారణలతో ప్రశాంతి విద్యానికేతన్ విద్యార్థులు



గణతంత్ర దినోత్సవంలో వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు గౌరబోయిన సమ్మయ్య



జనగామ: టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల క్యాంపు కార్యాలయంలో..



పాలకుర్తి టౌన్: శ్రీసోమేశ్వర ఆలయంలో.. ఆలయ చైర్మన్ రామచంద్రయ్య శర్మ

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

లింగాలఘణపురం: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రావడం ఖాయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర అన్నారు. గురువారం మండల కేంద్రంలో హాత్‌సే హాత్ జోడో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనతరం మండల కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. అదేవిధంగా ఊరూరా కాంగ్రెస్ జెండాలను ఆవిష్కరించారు. లింగాజీ, జగదీశ్‌చందర్‌రెడ్డి, దిలీప్‌రెడ్డి, నర్సింహ్ములు, విజయ్‌మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ నిబంధనలు విస్మరిస్తే చర్యలు తప్పవు

స్టేషన్‌ఘన్‌పూర్: కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి క్రమశిక్షణ కలిగిన పార్టీయని, పార్టీ నిబంధనల్ని ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇందిర అన్నారు. డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ముందుగా జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాను ఆమె ఆవిష్కరించి మాట్లాడారు.



స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న ఇందిర

సీజనల్ బెగ్గర్స్ వస్తారు.. వెళ్తారు : అమృతరావు

నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో ఎన్నికల ముందు సీజనల్ బెగ్గర్స్, కోవర్టులు వస్తారు, వెళ్తారని, పార్టీ శ్రేణులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పీసీసీ సభ్యుడు గంగారపు అమృతరావు అన్నారు. పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, ఘన్‌పూర్ మండల పార్టీ అధ్యక్షుడు శిరీష్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి పాటుపడాలి

జఫర్‌గఢ్: గ్రామ స్థాయిలో కాంగ్రెస్ బలోపేతానికి పార్టీ కార్యకర్తలు అంకితబావంతో పాటుపడాలని పీసీసీ సభ్యుడు అమృతరావు కోరారు. మండల కేంద్రంలో గురువారం జరిగిన గణతంత్ర దినోత్సవంలో ఆయనపాల్గొన్న అనంతరం జోడో యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు.

యాత్రకు మద్దతు తెలిపిన నాయకులు

బచ్చన్నపేట: భావి భారత ప్రధాని రాహూల్ గాంధీ చేపట్టనున్న హాత్‌సే హాత్ జోడో యాత్రకి మద్దతుగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు వంచ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.

ప్రతీ ఒక్కరం చేయి, చేయి కలుపుదాం

తరిగొప్పుల: ప్రతీ ఒక్కరం చేయి, చేయి కలిపి బంగారు భారత దేశాన్ని నిర్మిద్దామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ అన్నారు. రాహుల్ గాంధీ జోడో కార్యక్రమం 3500 కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.

పాలకుల వైఫల్యాలను ఎండగట్టాలి

దేవరుప్పుల: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను గడపగడకూ తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ ప్రణాళికను ప్రజలకు వివరించేందుకు చేపట్టిన జోడో యాత్రను విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి పిలుపునిచ్చారు.

పూర్వ విద్యార్థుల సాయం మరువలేనిది

పాలకుర్తి: పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సాయం మరువలేనిదని హెచ్‌ఎం అమరేందర్ అన్నారు. మండలంలోని ఈరవెన్ను గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2000–01, 2002–03 సంవత్సరంలో పదో తరగతి చుదువుకున్న పూర్వ విద్యార్థులు దాదాపు రూ.లక్ష వ్యయంతో నిర్మించిన కళా ప్రాంగణాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశలో హెచ్‌ఎం మాట్లాడారు. సర్పంచ్ నిర్మల, ఎంపీటీసీ కొడిశాల యాదగిరి, ఉప సర్పంచ్ ఐలయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ బ్రహ్మచారి, ఉపాధ్యాయులు నర్సయ్య, వెంకటేశ్వర్లు, మధుకర్‌రెడ్డి, సరిత, కేదారిశ్వరి, మధు, పూర్వ విద్యార్థులు అశోక్, మహేందర్, సోమన్న, చంద్రబాబు పాల్గొన్నారు.



కళాప్రాంగణాన్ని ప్రారంభిస్తున్న హెచ్‌ఎం

రాజ్యాంగ రథయాత్ర

జనగామ రూరల్: దళిత శక్తి ప్రోగాం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విశారధన్ మహారాజ్ ఆదేశాల మేరకు గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలో రాజ్యంగ శోభా రథయాత్రను నిర్వహించారు. ఏఎస్సై మనోహర్ జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. జిల్లా అధ్యక్షుడు శేఖర్ మహారాజ్, రాష్ట్ర కమిటీ సభ్యుడు చిరంజీవి, పర్శరాములు, పవన్‌కళ్యాణ్, కిష్టయ్య పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న డీఎస్పీ నాయకులు

దళితులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

స్టేషన్‌ఘన్‌పూర్: నిరుపేద దళితులకు జీవన ఉపాధి కోసం డెయిరీ ఫారం యూనిట్లను మంజూరు చేసి ఆదుకోవాలని దళిత కోళ్ల ఫారాల అభివృద్ధి సేవాసంఘం అధ్యక్షుడు యాదగిరి, కార్యదర్శి సింగపురం మోహన్ కోరారు. డివిజన్ కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. సంఘం ఉపాధ్యక్షుడు జీడి ఆనందం, ఎం.వెంకటయ్య, సంయుక్త కార్యదర్శి చింత భాస్కర్, అయిలపాక జేమ్స్, వెంకటేశం, యాకయ్య, చంద్రయ్య, కొమురయ్య, వెంకటయ్య, వెంకటస్వామి, లాజర్, ప్రకాశం, కిష్టయ్య, మోహన్, ప్రవీణ్, వినయ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ మార్గం అనుసరణీయం

జఫర్‌గఢ్: మహాత్మాగాంధీ మార్గం అనుసరణీయమని పీసీసీ సభ్యుడు గంగారపు అమృతరావు అన్నారు. వడ్డెగూడెంలో దాతలు మామిడి శీనయ్య కొమురమ్మ దంపతులు, బైరి వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మహాత్మాగాంధీ విగ్రహాన్ని అమృతరావు చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సర్పంచ్ నర్సింగరావు, నాయకులు భిక్షపతి, ఎల్లయ్య, కృష్ణమూర్తి, సదయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'అక్రమ భూ దందాలను నిలువరించాలి'



ఆందోళన చేస్తున్న సోమయ్య కుటుంబ సభ్యులు

దేవరుప్పుల: కుటుంబ సభ్యుల ప్రమేయంలేకుండా ధరణి పేరిట అక్రమ భూదందాలకు పాల్పడే చర్యలను నిలువరించాలని కామారెడ్డిగూడెంకు చెందిన దండు సోమయ్య కుటుంబ సభ్యులు గురువారం తహసీల్ ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భార్య దండు మంజుల, కొడుకు సూర్యతేజ, కూతుర్లు ప్రియాంక,భూమికలు మాట్లాడారు. మద్యానికి బానిసైన తమ తండ్రి సోమయ్యను కొందరు ప్రలోభాలకు గురిచేసి జాతీయ రహదారి పక్కన గల విలువైన భూమిని ధరణిలో స్లాట్ బుక్ చేసి కాజేసేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. మేజర్లయిన తమ ప్రమేయం లేకుండా భూవిక్రయాలు చేపట్టిన సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోని, భూ రిజిస్ట్రేషన్‌ను నిలిపివేయాలని తహసీల్దార్ రవీందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సమస్యతోనే తమ తండ్రి సోమయ్య రెండు రోజులుగా కనిపించడంలేదని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు.

సంక్షిప్త సమాచారం

పరామర్శ

దేవరుప్పుల: మండలంలోని మాజీ సర్పంచ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు జోగు వెంకి ఎల్లయ్య భార్య రామనర్సమ్మ మృతిచెందగా ఆమె మృతదేహానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

అభినందనీయం

నర్మెట: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అభివృద్ధికి దాతలు చేయూతనివ్వడం అభినందనీయమని హెచ్‌ఎంలు భూక్య బాలకుమార్, ఉప్పుగల్ల శ్రీధర్ అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని మల్కపేట పాఠశాల విద్యార్థులకు మున్సిపల్ ఏఈ బానోత్ భిక్షపతి (రూ. 10 వేలు), కన్నెబోయిన గూడెం పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ హెమలతా రాజలింగం (రూ. 30 వేలు) తమ సొంత ఖర్చులతో గురువారం షూ, బెల్ట్, టై, ఐడెంటిటీ కార్డులు, పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు.

నియామకం

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా మండలంలోని శివునిపల్లికి చెందిన నీల రాకేష్‌ను నియమించినట్లు సంఘం యూత్ జిల్లా అధ్యక్షుడు పండుగ హరీష్ ప్రకటనలో తెలిపారు.

బహుమతుల ప్రదానం

తరిగొప్పుల: గణతంత్ర దినత్సవం పురస్కరించుకొని గురువారం మండలంలోని అంకుషాపూర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన జట్లకు పీఏసీఎస్ డైరెక్టర్ నాగపూరి కిషన్ తన సొంత డబ్బులతో బహుమతులు అందజేశారు.

విద్యార్థులకు అండగా ఉంటా

చిల్పూరు: గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు అండగా ఉంటానని బహుమతుల దాత, చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు అన్నారు. పల్లగుట్ట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పొట్లపల్లి చక్రదర్‌రావు స్మారకార్థం స్వయంగా ఏర్పాటు చేయించిన కబడ్డీ, బ్యాడ్మింటన్ క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.

ఎన్నిక

నర్మెట: నర్మెట యాదవ సంఘం అధ్యక్షుడిగా నక్కల తిరుపతి ఎన్నికయ్యారు. మండలకేంద్రంలో గురువారం నిర్వహించిన ఎన్నికలో సభ్యులు ఏకగ్రీవంగా రెండు సంవత్సరాల కాలపరిమితి కల్గిన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ఎర్రబోయిన రాజు, ప్రధాన కార్యదర్శిగా కన్నెబోయిన అంజయ్య, కోశాధికారిగా కాసాని ఆంజనేయులు తదితరులు ఎన్నికయ్యారు.

పాఠశాల అభివృద్ధికి పాటుపడాలి

బచ్చన్నపేట: తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి అందరూ పాటు పడాలని బండనాగారం మాజీ ఉప సర్పంచ్ ఎండి.జహంగీర్ అన్నారు. గురువారం గ్రామంలో పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందించారు.

గీత కార్మికుడికి గాయాలు

చిల్పూరు: మండల కేంద్రానికి చెందిన నారగోని ప్రభాకర్ గురువారం మధ్యాహ్నం కల్లు గీసేందుకు తాటిచెట్టు ఎక్కగా మోకు జారడంతో పైనుంచి పడడంతో తీవ్రగాయాలయ్యాయి. వెంటనే అతన్ని చికిత్స కోసం ఎంజీఎం ఆస్పత్రికి తీసుకెళ్లారు.

జరిమానా

బచ్చన్నపేట: హరితహారంలో రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను నష్ట పర్చిన వారికి జరిమాన విధించినట్లు మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్‌రాజ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ జీయో టెలీ కంపెనీ కేబుల్ నెట్‌వర్క్ పనులు చేసేవారు కొడవటూర్ నుంచి కేసిరెడ్డిపలి సమీపంలో రోడ్డు పక్కన నాటిన మొక్కలను నష్ట పర్చినందులకు ఆ కంపనీ వారికి రూ.10 వేల జరిమాన విధించినట్లు అనిల్‌రాజ్ తెలిపారు.

శతాధిక వృద్ధురాలి మృతి

బచ్చన్నపేట: చిన్నరామన్‌చర్లలో శతాధిక వృద్ధురాలు గాదెపాక సాయిమల్లవ్వ (104) గురువారం సాయంత్రం మృతి చెందిందింది. అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

నర్మెట: విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మండల నోడల్ అధికారి హెచ్‌ఎం ఇర్రి వెంకట్ రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని వెల్దండ రాక్‌స్టార్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ముగ్గుల, వ్యాసరచన పోటీల విజేతలకు గురువారం బహుమతులను అందజేశారు.

కంప్యూటర్ల అందజేత

జనగామ రూరల్: మండలంలోని ఎర్రగోల్లపహాడ్‌లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలకు పీఏసీఎస్ చైర్మన్ చిర్ర శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థులకు నాలుగు కంప్యూటర్లు గురువారం అందజేశారు.

తమ్మడపల్లి (ఐ) పాఠశాలకు..

జఫర్‌గఢ్: మండలంలోని తమ్మడపల్లి (ఐ) ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు ములుకుంట్ల శ్రీనివాస్ జ్ఞాపకార్థం భార్య మంజుల, కుమార్తెలు పాఠశాల పూర్వ విద్యార్థులు స్రవంతి, స్వాతి టీవీని గురువారం బహూకరించారు.